నేటి
APTEL 2023/16425
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 100 శుక్రవారం అక్టోబర్ 20 - 2023 పేజీలు 4. వేల :4 /

అక్క చెల్లెమ్మల సాధికారతకు అండగా ఉండేదే

జగనన్న చేదోడు పథకం.



ఆంధ్ర ప్రగతి ఎమ్మిగనూరు అక్టోబర్ 19:

వెనుకబడిన కులాలను, వెనుకబడిన వర్గాలను.. వెన్నెముక మాదిరిగా దృఢంగా మారుస్తామూ అని ఏదైతే మాట ఇచ్చామో పాదయాత్ర సందర్భంగా.. ఈ రోజు నేను మీ బిడ్డగా మీ అన్నగా.. మీ తమ్ముడిగా.. సగర్వంగా తలెత్తుకుని చెబుతా ఉన్నాను. ఈ 52 నెలల పరిపాలనలో నవరత్నాల్లోని ప్రతీ ఒక్క కార్యక్రమం ద్వారా నా ఎస్సీలను, నా ఎస్టీలను, నా బీసీలను, నా మైనారిటీలను, నా నిరుపేద వర్గాలను చేయి పట్టుకుని నడిపించగలిగాను. వారి జీవిత ప్రయాణంలో తోడుగా ఉండగలిగామని సగర్వంగా, మీ బిడ్డగా చెప్పుకోవడానికి గర్వపడుతున్న" అని సీఎం జగన్ ఎమ్మిగనూరు బహిరంగ సభలో చెప్పారు.

వరుసగా నాలుగో ఏడాది జగనన్న చేదోడు కార్యక్రమం గురువారం కర్నూల్ జిల్లా ఎమ్మిగనూరులో ఏర్పాటు చేశారు

మిగతాది 2లో...

బీజేపీతో పొత్తు చిచ్చు..

రాష్ట్ర అధ్యక్షుడిపై వేటు వేసిన దేవేగౌడ

బీజేపీతో పొత్తు పెట్టుకోవాలని జేడీఎస్ పార్టీ నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయం పార్టీలో అంతర్గత విభేదాలకు దారి తీసింది. పార్టీ నిర్ణయాన్ని జేడీఎస్ కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుడు సీఎం ఇబ్రహీం వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో ఇబ్రహీంపై పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ప్రధాని దేవేగౌడ వేటు వేశారు. పార్టీ రాష్ట్ర విభాగాన్ని రద్దు చేశారు. కర్ణాటక రాష్ట్ర తాత్కాలిక అధ్యక్షుడిగా తన కుమారుడు, మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామిని నియమించారు.

ఈ సందర్భంగా మీడియాతో దేవేగౌడ మాట్లాడుతూ... కుమారస్వామి నాయకత్వానికి దేశ స్థాయిలో గుర్తింపు ఉందని చెప్పారు. అందుకే పార్టీ శాసనసభాపక్ష నేతగా, రాష్ట్ర అధ్యక్షుడిగా కుమారస్వామిని నియమించాలని అందరం నిర్ణయించామని తెలిపారు. మరో విడత చర్చలు జరిపిన తర్వాత రాష్ట్ర కార్యవర్గాన్ని నియమిస్తామని చెప్పారు. కుమారస్వామి మాట్లాడుతూ... పార్టీని బలోపేతం చేయడానికే రాష్ట్ర కార్యనిర్వాహక విభాగాన్ని తమ అధ్యక్షుడు దేవేగౌడ రద్దు చేశారని అన్నారు. తన నాయకత్వంలో తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేశారని... ఈ విషయాన్ని ఇబ్రహీంకు తెలియజేస్తామని చెప్పారు. పార్టీని బలోపేతం చేయడమే తన లక్ష్యమని అన్నారు. మరోవైపు బీజేపీతో పొత్తును వ్యతిరేకించిన ఇబ్రహీం... భావసారూప్యత కలిగిన పార్టీ నేతలతో చర్చలు జరుపుతున్నారు.

ములాఖత్‌లో అమాయకుడైన బాలకృష్ణపై చంద్రబాబు కుట్ర:

- అంబటి రాంబాబు



రాజమహేంద్రవరం కేంద్రకారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు అక్కడి నుంచే కుట్రలు చేస్తున్నాడని మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు.

చంద్రబాబు బావమరిది, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తొలుత తాను పరామర్శకు వెళ్తానని ప్రకటించారని, కానీ ఇప్పుడు తన సతీమణి భువనేశ్వరి ఎందుకు పరామర్శకు వెళ్తానని చెప్పారు? అని ప్రశ్నించారు. ఇందులో ఎలాంటి కుట్ర లేదా? అని నిలదీశారు. గురువారం అంబటి మీడియాతో మాట్లాడుతూ... తనకు చాలా విచిత్రంగా అనిపిస్తోందని, చంద్రబాబు జైల్లో ఉన్నా కుట్రలు చేస్తున్నారన్నారు. ములాఖత్‌లలోనూ కుట్ర చేశారన్నారు. చంద్రబాబు అరెస్టు కారణంగా ఆవేదనతో మృతి చెందినవారందరినీ తాను పరామర్శిస్తానని బాలకృష్ణ ప్రకటించారని, కానీ ఇప్పుడు భువనేశ్వరి ప్రశ్నించడం ఏమిటన్నారు. ఇది ములాఖత్‌లో జరిగిన కుట్ర కాదా? అన్నారు. బాలకృష్ణ పలకరించడం మొదలు పెడితే నారావారి నుంచి పార్టీ పోతుందని భయపడినట్లు ఉన్నారన్నారు. నందమూరి వారి మీద నారావారి కుట్రలు కనిపిస్తున్నాయన్నారు. బాలకృష్ణ అయితే అమాయకుడు కాబట్టి చంద్రబాబు కుట్రలకు సర్దుకుంటారన్నారు. కానీ ఇదివరకు తాను పరామర్శిస్తానని చెప్పిన బాలకృష్ణ ఇప్పుడు ఎందుకు వెళ్లడం లేదో చెప్పాలన్నారు. ఆయనను ఆపేసి, భువనేశ్వరిని పంపించడం వెనుక కుట్ర ఏం దాగి ఉంది? అని నిలదీశారు. ఎన్టీఆర్ నుంచి మొదలు అన్నీ కుట్రలే అన్నారు. హరికృష్ణ ఉన్నప్పుడు ఆయనను చంద్రబాబు ఉపయోగించుకున్నారని, ఆయన గెలిచి, మంత్రి అయ్యాక ఆ తర్వాత పక్కన పెట్టారన్నారు. ఇలా నందమూరి కుటుంబాన్ని అవసరానికి ఉపయోగించుకుంటాడని ఆరోపించారు. నిజం ఎప్పుడూ నిప్పులాంటిదని, చంద్రబాబు కుట్రలు బయటకు వస్తున్నాయన్నారు. చంద్రబాబు ఆరోగ్యం బాగాలేదని ప్రచారం చేస్తున్నారని, కానీ అదంతా వట్టిదే అన్నారు. చంద్రబాబుకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయి తప్ప ఆయన ఆరోగ్యం చెడిపోలేదన్నారు. చంద్రబాబు ఆరోగ్యాన్ని చూపించి ప్రజల్లో సింపతీ పొందే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజలు వాస్తవాలు గ్రహించాలన్నారు. ఇన్ని రోజులుగా ఆయనకు కోర్టులలో బెయిల్ రాలేదంటే కచ్చితమైన ఆధారాలతో చిక్కినట్లేనని అందరూ అర్థం చేసుకోవాలన్నారు.

వారు నాపై విమర్శలు చేస్తుంటే సంతోషంగా ఉంది!: రాహుల్ గాంధీ

- మంథనిలో బస్సు యాత్రలో పాల్గొన్న రాహుల్ గాంధీ
- బీజేపీకి మజ్లిస్, బీఆర్ఎస్ మద్దతుగా ఉన్నాయని ఆరోపణ
- కేసీఆర్ బీజేపీకి మద్దతిస్తున్నందువల్లే సీబీఐ, ఈడీ ఆయన వెంట పడవని వ్యాఖ్య

మజ్లిస్ పార్టీ దేశవ్యాప్తంగా ఎన్నికల్లో పాల్గొని బీజేపీకి సహకరిస్తోందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. మంథనిలో నిర్వహించిన బస్సుయాత్రలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఒంటరి కాదని, బీజేపీ, మజ్లిస్‌తో కలిసి అది ముందుకు సాగుతోందని ఆరోపించారు. తాను బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్నానని, అందుకే తనపై ఎన్నో కేసులు పెట్టారన్నారు. తన సభ్యత్వాన్ని లాక్కున్నారని, తన ఇంటిని లాక్కున్నారన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ బీజేపీకి మద్దతిస్తున్నారన్నారు. అందుకే ఆయన వెంట సీబీఐ, ఈడీలు పడవన్నారు. బీజేపీతో పోరాడుతున్నానని నిరంతరం తన డీఎన్ఏ గుర్తు చేస్తోందని, బీజేపీకి మద్దతిచ్చేవారు తనపై విమర్శలు చేస్తోంటే తన పోరాటం సవ్యంగా సాగుతోందని అర్థమవుతోందన్నారు. అది తనకు చాలా సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. తెలంగాణలో

కాంగ్రెస్ హవా కొనసాగుతుందని, ఇక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. కులగణన ఎక్స్‌రే వంటిదన్నారు. అందుకే తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎక్స్‌రే అంటే కులగణన చేయిస్తామన్నారు.

అర్చకులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ శుభవార్త

విజయదశమి సందర్భంగా అర్చకులకు ముఖ్యమంత్రి జగన్ తీపికబురు అందించారు. 26 జిల్లాల్లోని 1,177 మంది అర్చకులకు కనీస వేతనం రూ.15,625 అమలు చేస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి జగన్ రేపు విజయవాడ కనకదుర్గమ్మ వారికి పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమ సమర్పించనున్నారు. కనకదుర్గమ్మ జన్మనక్షత్రమైన ఈ నెల 20వ తేదీకి, శుక్రవారం కలిసి వచ్చింది. దీంతో భక్తులు పెద్ద ఎత్తు తరలి వచ్చే అవకాశముంది. అమ్మవారు సరస్వతీ దేవి రూపంలో భక్తులను అనుగ్రహించనున్నారు

చంద్రబాబుకు రిమాండ్ మళ్ళీ పొడగింపు.

ఆంధ్ర ప్రగతి విజయవాడ అక్టోబర్ 19:

ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్ట్ అయి రాజమండ్రి జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబుకు మరో బ్యాడ్ న్యూస్. స్కిల్ కేసులో ఆయన రిమాండ్ ను విజయవాడ ఏసీబీ కోర్టు మరోసారి పొడిగించింది. ప్రస్తుతం ఆయన క్వాష్ పిటిషన్ పై సుప్రీంకోర్టులో తీర్పు పెండింగ్ లో ఉండటం, హైకోర్టులో బెయిల్ పిటిషన్ పై ఎటూ తేలకపోవడంతో చంద్రబాబు రిమాండ్ ను నవంబర్ 1 వరకూ పొడిగిస్తూ ఏసీబీ కోర్టు ఇవాళ నిర్ణయం ప్రకటించింది. స్కిల్ కేసులో గతంలో ఏసీబీ కోర్టు విధించిన రిమాండ్ ముగియడంతో సీఐడీ ఆయన్ను ఇవాళ వర్చువల్ గా జడ్జి ముందు హాజరుపర్చింది. దీంతో విచారణ జరిపిన న్యాయమూర్తి రిమాండ్ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే జైల్లో పరిస్థితులపై చంద్రబాబును ఆరా తీసినట్లు తెలిసింది. దీంతో తన భద్రతపై అనుమానాలు ఉన్నట్లు చంద్రబాబు జడ్జికి తెలిపారు. అయితే దాన్ని రాతపూర్వకంగా తనకు తెలియజేయాలని సూచించారు. అలాగే జైలు అధికారుల్ని చంద్రబాబు లేఖను తనకు పంపాలని ఆదేశించారు.

మరోవైపు చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో న్యాయమూర్తి వాటిపైనా ఆయన్ను ప్రశ్నించారు. ప్రస్తుతం ఆరోగ్యం ఎలా ఉందని అడిగారు. అలాగే ఆయన హెల్త్ రిపోర్టులను కోర్టుకు అందించాలని జడ్జి సూచించారు. దీంతో సీఐడీ అధికారులు చంద్రబాబు హెల్త్ రిపోర్ట్ ను కోర్టుకు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు చంద్రబాబు ఆరోగ్యంపై తమకు ఎప్పటికప్పుడు రిపోర్టులు ఇచ్చే విధంగా ఆదేశించాలని కోరుతూ ఆయన కుటుంబ సభ్యులు దాఖలు చేసుకున్న పిటిషన్ పై విచారణ జరగాల్సి ఉంది.

అటు చంద్రబాబు బెయిల్ పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఇవాళ దీనిపై మరోసారి విచారణ చేపట్టిన హైకోర్టు.. సుప్రీంకోర్టులో ఆయన క్వాష్ పిటిషన్ పై తీర్పు పెండింగ్ లో ఉన్న నేపథ్యంలో ఇప్పుడు ఎలాంటి నిర్ణయం

తీసుకోలేమని చెప్పినట్లు తెలిసింది. అయితే మధ్యాహ్నం విచారణ తర్వాత చంద్రబాబు బెయిల్ పై హైకోర్టు నిర్ణయం తీసుకోనుంది

అక్క చెల్లెమ్మల సాధికారతకు అండగా ఉండేదే జగనన్న చేదోడు పథకం.

ఈ సందర్భంగా సీఎం జగన్ పాల్గొని రాష్ట్రవ్యాప్తంగా 3,25,020 మంది అర్హులైన రజక, నాయీ బ్రాహ్మణ, టైలర్ అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలకు రూ. 325.02 కోట్ల ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారు. ప్రతి ఏటా రూ.10 వేల ఆర్థికసాయం చేస్తూ ఈ నాలుగేళ్లలో ఈ పథకానికి రూ.1,252.52 కోట్లు ఖర్చు చేశామని సీఎం తెలిపారు. జగనన్న చేదోడు పథకంలో 1.80 లక్షల మంది టైలర్లకు మంచి జరుగుతోందని, 1.45 లక్షల మంది నాయీబ్రాహ్మణలకు, రజకులకు మంచి జరుగుతుందని ఆనందం వ్యక్తం చేశారు.

“చేతి వృత్తులను నమ్ముకొని చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న వారందరికీ కూడా బతకలేని పరిస్థితి వస్తే ఎలా అన్నది కూడా ఆలోచన చేయండి. గత ప్రభుత్వం ఎప్పుడూ కూడా ఈ ఆలోచన చేయలేదు. మన ప్రభుత్వం వచ్చాక వారిని ఆదుకునేందుకు ఆలోచన చేస్తూ అడుగులు వేస్తున్నాం. చేదోడు కార్యక్రమం, వాహన మిత్ర, స్వయం ఉపాధిని ప్రోత్సహించే అనేక పథకాల ద్వారా తోడుగా నిలుస్తున్నాను. క్రమం తప్పకుండా ప్రతి ఏడాది సహాయం అందించే కార్యక్రమం జరుగుతున్నది ఈ నాలుగేళ్ల పాలనలోనే అన్నది గమనించాలని కోరుతున్నాను”- అని సీఎం జగన్ అన్నారు. అక్కచెల్లెమ్మల సాధికారతకు, వారికి అండగా తోడుగా నిలబడే మంచి అన్న, తమ్ముడు ముఖ్యమంత్రి స్థానంలో ఉండాలని ప్రతి కుటుంబం కోరుకుంటుందని, ఇలాంటి మార్పులన్నీ కూడా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ, ప్రతి కుటుంబంలోనూ ఇలాంటి మార్పులు కోరుకుంటే, అలాంటి పాలన కనిపిస్తే.. అది మా పాలన, మనందరి పాలన అంటారని, అది మీ బిడ్డ పాలన అంటారని, అది మీ జగనన్న పరిపాలన అంటారని సీఎం జగన్ ఉద్ఘాటించారు.

చంద్రబాబు పాలన చూస్తే కుప్పంలో ప్రజలకు కూడా చంద్రబాబు మా వాడు అని చెప్పుకునే పరిస్థితి కూడా అక్కడ కనిపించదని సీఎం ఎద్దేవా చేశారు. కుప్పంలో పేదవాడికి ఇంటి స్థలం కావాలంటే 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పరిపాలన చేసిన వ్యక్తి పేదవాడికి ఇంటి స్థలాలు ఇవ్వలేకపోయాడని దుయ్యబట్టారు. అదే మీ బిడ్డ ప్రభుత్వం అక్షరాల 20 వేల మంది పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడమే కాకుండా 8 వేల మందికి పక్కా ఇల్లు నిర్మిస్తున్నది సీఎం జగన్ ఉద్ఘాటించారు.

ఎన్నికలప్పుడు మేనిఫేస్టోతో వస్తారు.. ఆతర్వాత చెత్తబుట్టలో పడేస్తారు. “ఎన్నికలప్పుడు చంద్రబాబు అన్న మాటలు గుర్తున్నాయా? అప్పట్లో మీ ఇళ్లకు చంద్రబాబు, దత్తపుత్రుడి సంతకాలతో లెటర్లు తీసుకువచ్చారు. టీవీ అన్ చేస్తే చాలు..రూ.87612 కోట్ల వ్యవసాయ రుణాలు మాఫీ కావాలంటే, బ్యాంకుల్లో బంగారం ఇంటికి రావాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలనే మాటలు వినిపించాయి. చంద్రబాబు సీఎం అయ్యారు. రుణాలు మాఫీ దేవుడు ఎరుగు, అప్పడి దాకా రైతులకు ఇస్తున్న సున్నా వడ్డీ రుణాలను కూడా ఎత్తేశాడు. కనీసం రూ.15 వేల కోట్లు కూడా ఇవ్వలేదు. సున్నా వడ్డీ పథకం రద్దు చేసి, బ్యాంకుల్లో బంగారం వేలం వేశారు”- అని సీఎం విమర్శించారు.

అప్పటి పాలనకు, మీ బిడ్డ పాలనకు మధ్య తేడాను గమనించాలని సీఎం కోరారు. ఎన్నికల మేనిఫెస్టోను అప్పట్లో చంద్రబాబు చెత్తబుట్టలో వేశాడని, కనీసం 10 శాతం కూడా అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. అదే మీ బిడ్డ పాలనలో ఎన్నికలప్పుడు మీ బిడ్డ చెప్పిన మేనిఫెస్టోలో 99 శాతం వాగ్దానాలు పూర్తి చేసి ప్రతి గడప వద్దకు మేనిఫెస్టోను తీసుకెళ్లాడని సీఎం అన్నారు. గడప గడపకు వెళ్లి అక్కచెల్లెమ్మల ఆశీస్సులు తీసుకుంటున్న మీ బిడ్డ పాలనను గమనించాలని సీఎం మరొక్కసారి కోరారు.

రాజధాని భూములు నుంచి స్కిల్ స్కామ్ వరకు చంద్రబాబు అన్నింటా దోచుకోవటమే.

రాజధాని భూములు నుంచి స్కిల్ స్కామ్ వరకు, ఫైబర్ గ్రిడ్ నుంచి మద్యం కొనుగోళ్ల వరకు చంద్రబాబు అన్నింటా దోచుకోవటమే అని సీఎం ఆరోపించారు. అదే మీ బిడ్డ ఎటువంటి వివక్ష చూడకుండా 2లక్షల 38 వేల రూపాయిలు ప్రజలకు ఇచ్చాడని అన్నారు.

దేశమంతా మన రాష్ట్ర పొదుపు సంఘాలను చూస్తోంది.

పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలను మోసం చేస్తూ చంద్రబాబు అన్న మాటలు జ్ఞాపకం ఉందా? అని, అప్పట్లో టీవీల్లో ప్రకటనలు వచ్చేవని గుర్తు చేసి సీఎం వివరించారు. మంగళసూత్రం లాక్కెళ్తుంటే బాబు వచ్చి కాపాడారు అంటూ అడ్వర్టైజ్‌మెంట్ వచ్చేదని, బాబు సీఎం అయ్యాక అక్కచెల్లెమ్మల పొదుపు సంఘాలు సీ, డీ గ్రేడ్‌కు దిగజారిపోయాయని, 18 శాతం పొదుపు సంఘాలు దిగజాయిపోయాయని, పొదుపు సంఘాలకు సున్నా వడ్డీ పథకం కూడా చంద్రబాబు ఎత్తేశాడని సీఎం జగన్ ధ్వజమెత్తారు. అక్కచెల్లెమ్మలకు తోడుగా మంచి అన్నగా, తమ్ముడిగా మీ బిడ్డ ముఖ్యమంత్రి స్థానంలోకి వచ్చి చెయ్యి పట్టుకుని నడిపిస్తున్నాడని సీఎం అన్నారు. వైయస్ఆర్ ఆసరా, సున్నా వడ్డీ పథకం, వైయస్ఆర్ చేయూత, అమ్మ ఒడిద్వారా ఆదుకోగలిగామని చెప్పారు. ఈ రోజు ఆ సంఘాలు ఏ, బీ గ్రేడ్‌లుగా వర్ధిల్లుతున్నాయని,. బ్యాంకులు సెల్యూట్ కొట్టి పొదుపు రుణాలు ఇస్తున్నారని అన్నారు. దేశం మొత్తం మన రాష్ట్రంలోని పొదుపు సంఘాలను, అక్కచెల్లెమ్మల వైపు చూస్తోందని గర్వంగా చెప్పారు.

ఆరోగ్య సురక్షతో అందరికి ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని, ఆరోగ్యశ్రీ పరిధిని విస్తరించామని సీఎం జగన్ పేర్కొన్నారు. నిరుపేద బిడ్డలు వెళ్లే స్కూళ్లను ప్రైవేట్ కి అమ్మేసిన చంద్రబాబు పాలనకి నా నిరుపేద పిల్లలు బాబు చదవాలనే ఉద్దేశంతో ఇంగ్లీష్ మీడియం పెట్టి సాధారణ కాసులను డీజిటల్ క్లాసులుగా మార్చిన మీ బిడ్డ పరిపాలనకు తేడా గమనించాలని సీఎం కోరారు. “రాబోయేది కురుక్షేత్ర సంగ్రామంలో యుద్ధం జరుగబోయేది ఎవరికో తెలుసా.. పేదవాడు ఒకవైపు, పెత్తందారి మరోవైపు. కులాల మధ్య కాదు యుద్ధం జరిగేది. రేపుజరిగేది క్లాస్ వార్.. పేదవాడు ఒకవైపు, పెత్తందారు మరోవైపు ఉండే యుద్ధం జరుగబోతోంది. వీరి మాదిరిగా మీ బిడ్డకు ఎల్లో మీడియా సపోర్టుగా లేవు, వీళ్ల మాదిరిగా దత్తపుత్రుడి అండ, తోడు ఉండదు. ఆలోచన చేయండి”- అని సీఎం కోరారు.

రేపు జరుగబోయే కురుక్షేత్ర సంగ్రామంలో కౌరవులందరూ ఏకమవుతారని, తోడేళ్లన్ని ఏకమవుతాయని, కానీ మీ బిడ్డ కోరుకునేది పైన దేవుడి దయ, మీ చల్లని దీవెనలు మాత్రమే అని సీఎం జగన్ మరోసారి ఉద్ఘాటించారు. రేపు జరుగబోయే కురుక్షేత్రంలో ఓటువేసేందుకు వెళ్తున్నప్పుడు ఒక్కటే ఒక్కటి కొలమానంగా తీసుకోవాలని, మీ ఇంట్లో మీ బిడ్డ వల్ల మీకు మంచి జరిగిందా?లేదా అన్నది మాత్రమే కొలమానంగా తీసుకోవాలని, మీకు మంచి జరిగితే మీ బిడ్డకు మీరే సైనికులుగా నిలబడండని సీఎం జగన్ ప్రజలను కోరారు.

జగనన్న చేదోడు పథకం కింద 14,304 మంది అర్హులైన లబ్ధిదారుల ఖాతాలలో నిధులు జమ.

-జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 19:
జగనన్న చేదోడు పథకం కింద జిల్లాలో 14,304 మంది అర్హులైన లబ్ధిదారుల ఖాతాలలో రూ. 14,30,40,000/- లు రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్ నొక్కి జమ చేశారని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. గురువారం కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న చేదోడు పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా మూడో ఏడాది 3,25,020 మంది అర్హులైన రజక, నాయీ బ్రాహ్మణ, దర్జీలకు రూ.325.02 కోట్ల ఆర్థిక సహాయాన్ని లబ్దిదారుల ఖాతాల్లోకి నేరుగా జమ చేసే కార్యక్రమాన్ని లైవ్ ద్వారా స్థానిక వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్, బెస్త సంక్షేమ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, రజక సంఘ డైరెక్టర్ వెంకటలక్ష్మి తదితరులు వీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న చేదోడు పథకం కింద జిల్లాలో నాల్గవ విడతలో ఒక్కక్కరికి 10 వేల రూపాయల చొప్పున 14,304 మంది అర్హులైన లబ్ధిదారుల ఖాతాలలో రూ. 14,30,40,000/- లు రాష్ట్ర ముఖ్యమంత్రి జమ చేసారన్నారు. జిల్లాలోని ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 2820 మంది లబ్ధిదారులకు 2,82,00,000 రూపాయలు, బనగానపల్లెలో 3163 మందికి 3,16,30,000 రూపాయలు, డోన్ లో 1687 మందికి 1,68,70,000 రూపాయలు, నందికొట్కూరులో 1417 మందికి 1,41,70,000 రూపాయలు, నంద్యాలలో 2999 మందికి 2,99,90,000 రూపాయలు, శ్రీశైలంలో 1519 మందికి 1,51,90,000 రూపాయలు, పాణ్యంలో 699 మందికి 69,90,000 రూపాయలు వెరసి మొత్తం 14,304 మంది లబ్ధిదారుల ఖాతాలలో రూ. 14,30,40,000/- లు జమ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మొదటి విడతలో 12,349 మంది లబ్ధిదా రులకు 12.349 కోట్లు, రెండవ విడతలో 11479 మంది లబ్ధిదారులకు రూ.11.479 కోట్ల రూపాయలు మూడవ విడతలో 13,536 మంది లబ్ధిదారులకు రూ.13.536 కోట్ల రూపాయలు గతంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు.



అనంతరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో జగనన్న చేదోడు పథకం కింద 14,304 మంది అర్హులైన లబ్ధిదారుల ఖాతాలలో రూ. 14,30,40,000/- చెక్కును జిల్లా కలెక్టర్, బెస్త సంక్షేమ సంఘ డైరెక్టర్, రజక సంఘ డైరెక్టర్ లబ్ధిదారులకు అందజేశారు

ఈ నెల 20 వ తేదీ ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ డే.

-జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 19:
ప్రభుత్వ ఉత్తర్వుల నెం.1233 లోని ఆదేశాల మేరకు నెలలో ప్రతినెల 3వ శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ డే లో భాగంగా ఈ నెల 20 వ తేదీ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఉద్యోగుల గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సమస్యలు, దరఖాస్తులతో ఈనెల 20వ తేదీ ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం 1-30 వరకు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఉద్యోగి తన దరఖాస్తులో సిఎఫ్ఎంఎస్ ఐడి తప్పనిసరిగా వేయాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఉద్యోగుల గ్రీవెన్స్ డేను నిర్వహిస్తోందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కేసి కెనాల్ అధికారులతో మాట్లాడి రైతులకు సాగునీరును విడుదల చేసిన మాజీ మంత్రి.

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ అక్టోబర్ 19:
నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ తాలూకా దొర్రపాడు మండలం నుండి నీరు రైతులకు సరఫరా అయ్యే కెసి కెనాల్ నీరు రాలేదని కారణంతో భూమా అఖిల ప్రియ దృష్టికి వెళ్లడంతో కెసి కాల్వకు నీళ్లు రాక రైతులు ఇబ్బంది పడుతున్నారని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ గారిని కలిసిన కేసి కెనాల్ రైతులు. వెంటనే స్పందించి రైతులతో కలిసి దొర్నిపాడు నుంచి గోస్పాడు మండలం యాలూరు వరకు కేసీకాలను పర్యవేక్షించిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియ. కేసీ కెనాల్ కు సంబంధించిన అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయించిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియ. జనవరి వరకు రైతులను కరెంటు కోతలు కానివ్వండి మీరు కానివ్వండి ప్రతి రైతు పండిస్తున్న పంటను నీరు లేక ఇబ్బంది పట్టిస్తే ఊరుకునేది లేదు భూమా అఖిలప్రియ మాజీ మంత్రివర్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ యామగురప్ప గారు శ్రీకాంత్ రెడ్డి కాటంరెడ్డి గారు భూమా అభిమానులు భూమా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి.

ఆంధ్ర ప్రగతి ఎమ్మిగనూరు అక్టోబర్ 19:
జిల్లాలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఎమ్మిగనూరు జగనన్న చేదోడు కార్యక్రమం పర్యటన సందర్భంగా సభా ప్రాంగణాన్ని విద్యార్థి సంఘాల నేతలు ముట్టడించారు. అనంతరం పోలీసులు విద్యార్థి సంఘాల నేతలను అరెస్ట్ చేసి ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగరాజు, ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షబీర్ బాష, పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు అఖండ, బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాని కరువు జిల్లా గా ప్రకటించి కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను రద్దు చేసి, కరువు స్కాలర్ షిప్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా జిల్లాలో ఉన్నటువంటి రాయలసీమ యూనివర్సిటీ అభివృద్ధి కొరకు వంద కోట్లు నిధులు కేటాయించాలని, జిల్లాలో ఉన్నటువంటి సాంఘిక, సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. ఎమ్మిగనూరు లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేసి అన్ని రంగాల కోర్సులను ప్రవేశపెట్టాలని కోరారు. క్లస్టర్ యూనివర్సిటీ కట్టడాల్లో కోట్ల రూపాయలు దోచుకున్నట్టువంటి ప్రజాప్రతినిధులు పై విచారణ జరిపించి, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఆదోనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనాలు నిర్మించి, పూర్తి స్థాయిలో ఫ్యాకల్టీ నియమించాలని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ అండ్ కాస్మొటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయలని కోరారు. అలాగే నూతన జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాల విలీనం పేరుతో గ్రామీణ విద్యార్థులకు ప్రాథమిక విద్యను దూరం చేసారని అన్నారు. మెడికల్ విద్యార్థులకు శాపంగా మారిన జి.ఓ 107,108 రద్దు చేయలాని డిమాండ్ చేశారు. జీఓ 77 తీసుకువచ్చి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు పి.జి.విద్యను దూరం చేశారని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అనాలోచిత నిర్ణయాలు వలన విద్యావ్యవస్థ ను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ. ఎస్.ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి, పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు కె రమణ, బి.రామకృష్ణ పాల్గొన్నారు

నంద్యాలలో యువకుడు దారుణ హత్య.

ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైం, అక్టోబర్ 19:
నంద్యాలలో గురువారం రాత్రి రోహిత్ అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. పట్టణంలోని ప్రియాంక నగర్ లో అధ్యాపకుడు రమేష్ నివాసం ఉంటున్నారు. అతనికి ఒక కొడుకు ఒక కుమార్తె ఉన్నారు. ఇతని భార్య ఐదు నెలల క్రితం మరణించింది. కుమారుడు రోహిత్ అర్జిఎం కళాశాలలో బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్నాడు. కుమార్తె చదువు పూర్తి కావడంతో ఉద్యోగం అన్వేషణలో బెంగళూరులో ఉంటున్నారు. గురువారం రాత్రి తండ్రి కుమారుడు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. అప్పటికే మద్యం సేవించిన అధ్యాపకుడు రమేష్ క్షణికావేశంలో రోహిత్ ను కత్తితో పొడిచినట్లు తెలుస్తోంది. రోహిత్ ఇంట్లో నిర్జీవంగా పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకొని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఆరోగ్యశ్రీ యాప్ ను డౌన్లోడ్ చేసుకునేలా చర్యలు తీసుకోండి.

-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 19: ప్రతి పౌరుడు ఆరోగ్యశ్రీ యాప్ ను డౌన్లోడ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ అధికారులను ఆదేశించారు.గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి ఏపీ సెక్రటేరియట్ నుండి వర్చువల్ విధానంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, జగనన్న ఆరోగ్య సురక్ష, ప్రాధాన్యత భవనాలు, గృహ నిర్మాణాలు, గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే, బాల్యవివాహాల నివారణ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ తో పాటు జిల్లాధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఆరోగ్యశ్రీ యాప్ ను డౌన్లోడ్ చేసుకునేలా వాలంటీర్ల ద్వారా విస్తృత ప్రచారం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్యాధికారులను ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలలో రిఫరల్ కేసులకు సంబంధించిన పేషంట్లను ఏఎన్ఎం ల ద్వారా ఆరోగ్య మిత్ర సిబ్బందికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కంటి వెలుగు కింద అవసరమైన పేషెంట్ల ఆపరేషన్లకు సంబంధించి 45 రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మలేరియా వ్యాధి ప్రబలకుండా దోమల నియంత్రణకు మున్సిపల్ అధికారులు, పంచాయతీ సిబ్బంది నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. టీబి, లెప్రసీ, డెంగ్యూ తదితర కొత్తగా సంక్రమించిన వ్యాధులపై అప్రమత్తంగా ఉండి వ్యాధి నివారణ చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమంలో రీఓపెన్ అయిన కేసులను మండలాల వారీగా విభజించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని గ్రామ, వార్డు సచివాలయ డిఎల్డివో ను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఎంఎన్హెచ్వో డా, వెంకటరమణ, డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా, సిపిఓ వేణుగోపాల్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

రెండవసారి కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంటు జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన లక్ష్మీ నరసింహ యాదవ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 19: నూతనంగా రెండవ సారి కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంటు జిల్లా అధ్యక్షులుగా లక్ష్మీ నరసింహ యాదవ్ ని మరియు కర్నూలు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులుగా కే బాబు రావుని ఎన్నుకున్నదుకు ఈరోజు హైదరాబాద్ నగరంలో రాష్ట్ర పిసిసి అధ్యక్షులు శ్రీ గిడుగు రుద్రరాజుని లక్ష్మీ నరసింహ యాదవ్ మరియు బాబు రావు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం వారిని శాలువాతో సత్కరించి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం అందజేసిన లక్ష్మీ నరసింహ యాదవ్ గారు వారితో పాటు రాష్ట్ర అధికార ప్రతినిధి అనంత కరుణాకర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి చిప్పాగిరి లక్ష్మీ నారాయణ, మరియు మిగతా నాయకులు పాల్గొన్నారు.

వైయస్సార్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి.

- ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ అక్టోబర్ 19: అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే శిల్ప రవిరెడ్డిఅన్నారు. నంద్యాలమండలంలోని చబోలు గ్రామంలో 159 వరోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో పర్యటించారు. గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను లబ్ధిదారులు అందజేసి సంక్షేమ ఫలాలపై ఆరా తీశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్ ప్రభుత్వం అన్నారు అలాగే సచివాలయాలు ఆరోగ్య కేంద్రాలు ద్వారా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తరతకుండా ఏర్పాటు చేశామన్నారు. గతంలో తెలుగుదేశం నాయకులు ప్రజలను మోసపు మాటలతో మాయ చేశారని, వైఎస్ఆర్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాకుండా మరిన్ని సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైయస్సార్ ప్రభుత్వానికి పట్టం కడతారని ప్రజలలో వైఎస్ఆర్ ప్రభుత్వం పై ఆత్మవిశ్వాసం పెరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వరరెడ్డి, ఎంపీడీవో సుగుణ శ్రీ ,సర్పంచ్ మౌనిక, ఎంపీటీసీ చెన్నయ్య, ఉపసర్పంచ్ హుస్సేన్ భాషా,నగనందరెడ్డి,రాజగోపాల్ రెడ్డి,మదర్ సా,తిమోతి, బాల ఉసేని, పాలమాభు, విశాల్ రెడ్డి మధు గోపాల్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, మహేష్, శివ నారాయణ ,మరియు వైసిపి కార్యకర్తలు సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆలూరు నియోజవర్గంలో భారత్ జోడో యాత్ర చేపట్టి సంవత్సరం.

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత భావి ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ గారు
భారత్ జోడో యాత్ర ఆలూరు నియోజకవర్గంలో
అడుగుపెట్టి నేటికి సంవత్సరం పూర్తయిన సందర్భంగా

ఆంధ్ర ప్రగతి ఆలూరు అక్టోబర్ 19: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ఆలూరు నియోజకవర్గం లో అడుగు పెట్టి నేటికీ సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాజీ జెడ్పీటీసీ చిప్పగిరి లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో ఆలూరు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ %ఁ% పాదయాత్ర నిర్వహించారు ముఖ్య అతిథులుగా కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ బాబురావు , నంద్యాల పార్లమెంటు జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి అనంత కరుణాకర్ బాబు హాజరై ర్యాలీలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం అభినందన సభలో పాల్గొని భారత్ జొడో యాత్రలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసి ప్రసంగించారు

పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ముత్తుమల

. కంభంలో
తెలుగుదేశం పార్టీ గిద్దలూరు నియోజకవర్గం ఇంచార్జి మాజీ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గారు కంభం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు సిరివెళ్ల రవికుమార్ తండ్రి సిరివెళ్ల సామ్యూల్ పార్థివ దేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియచేసారు అశోకన్న వెంట మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు

చంద్రబాబు బయటకు రాకపోతే టిడిపిని నడిపే నాయకుడు ఎవరు..?

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 19: టిడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్ అక్రమమైనా, సక్రమమైనా, అది జరిగిపోయిన విషయం. రాజకీయంగా టీడీపీని దెబ్బ తీయాలని జగన్ చేసినా, వచ్చిన అవకాశాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవాలని తెలుగుదేశం ప్రయత్నిస్తున్నా%ా% రాబోయే రెండు, మూడు నెలల్లో జరగనున్న పొలిటికల్ పరిణామాలు వచ్చే సార్వత్రిక ఎన్నికలలో తీవ్ర ప్రభావాన్ని చూపనున్నాయి.బాబు అరెస్ట్ తో జనసేన ముందుకు వచ్చి పొత్తులను అధికారికం చేసింది. అయితే దీనిని ఎలా ప్రజల్లోకి తీసుకెళ్తారు? ప్రజల చేత ఏ స్థాయిలో ఆమోద ముద్ర వేయించుకుంటారు? అనేది అత్యంత ఆసక్తికరంగా మారనుంది. జనసేనకు పవన్ కళ్యాణ్ వంటి స్టార్ హీరో ఉండడం కలిసొచ్చే అంశం. అయితే టీడీపీకి ఇప్పటివరకు అన్నీ తానై చంద్రబాబు నడిపించారు. ప్రస్తుతం కోర్టులో జరుగుతున్న పరిణామాలు పరిశీలిస్తే, చంద్రబాబు ఇప్పట్లో విడుదల అవుతారా? లేదా? అన్నది తెలుగుదేశం పార్టీ వర్గాలతో పాటు, సామాన్య ప్రజలలోనూ ఒకింత ప్రశ్నార్ధకంగా మారింది. ఒకవేళ అదే జరిగితే టీడీపీ తరపున నిలబడడానికి లోకేష్, బాలకృష్ణలు సఫలీకృతం అవుతారా? అంటే అది ఒకింత అనుమానాస్పదమే అని చెప్పక తప్పదు.

లోకేష్ కు పాదయాత్ర ద్వారా లభించిన ప్రజాధరణ కలిసి వచ్చే అంశమే అయినప్పటికీ, పార్టీ బాధ్యతలను మొత్తం తన భుజాల మీద మోసుకుని ముందుకు నడిపే సామర్ధ్యత ఏ స్థాయిలో ఉందన్నది చూడాల్సిన విషయం. అందులోనూ జనసేనతో పొత్తు ఉన్న నేపథ్యంలో, సీట్ల పంపకాలు – పార్టీ నేతల బుజ్జగింపులు, ఇవన్నీ చాలా కీలకమైన అంశాలు. ఇంత ఒత్తిడిని లోకేష్ తట్టుకోగలుగుతాడా?

ఓ విధంగా ఇవన్నీ ఆలోచనలు చేసే జగన్ రాజకీయంగా తన వ్యూహాన్ని అమలు చేసారా? అన్న ప్రశ్న తలెత్తక మానదు. నిజంగా చంద్రబాబుని మరో ఆరు మాసాల పాటు విజయవంతంగా జైలులో ఉంచగలిగితే, జగన్ తన ప్రత్యర్థులకు చెక్ పెట్టే రాజకీయాలు చేయబోతున్నారా? అన్నది వేచిచూడాల్సిన విషయం.

చంద్రబాబు అరెస్ట్ అనేది ప్రజలలో పెద్ద ఎత్తున సానుభూతిని సృష్టించిన మాట వాస్తవమే. అయితే దీనిని ప్రజల్లోకి అంత బలంగా చెప్పగలిగే టీడీపీ నాయకుడు కనిపించకపోవడమే ఇక్కడ తెలుగుదేశం పార్టీని ఇరుకున పెట్టే అంశం. ప్రస్తుతం ఉన్న నేతలందరూ బాబు చాటు నీడలే తప్ప, బాబు స్థాయికి ఏ ఒక్కరూ సరిపోరు. అందులోనూ పదవులు వస్తే అనుభవించేందుకు చూపే ఉత్సాహం, ఆపద వస్తే పోరాటం చేయడంలో టీడీపీ నేతలు చూపకపోవడం పార్టీ కార్యకర్తలను నిరాశకు గురి చేసే అంశం

విద్యార్థిని అభినందించిన కలెక్టర్

ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలో పుల్లలచెరువు జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థి మల్లెల నిఖిల్ చంద్ జాతీయస్థాయి ఇన్స్పైర్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. దీంతో కలెక్టర్ దినేష్ కుమార్ గురువారం విద్యార్థిని అభినందించారు. జాతీయస్థాయిలో నిలిచిన 60 ప్రాజెక్టుల్లో నిఖిల్ తయారుచేసిన ఫ్యాబ్రికేషన్ ఆఫ్ ఫోర్ వే యక్సా మిషన్ అనే ప్రాజెక్టు ఎంపికైంది. దీంతో ఢిల్లీలో జరిగిన పోటీల్లో రాష్ట్రం నుంచి నిఖిల్ పాల్గొన్నారు.

నకిలీ స్టాంపుల కేసులో మరో నలుగురు అరెస్ట్:ఎస్పీ

ఒంగోలులో జరిగిన నకిలీ రబ్బర్ స్టాంపులు, దస్తావేశాల కేసుకు సంబంధించి మరో నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్పీ మల్లిక గార్గ్ తెలిపారు. ఎస్పీ కార్యాలయంలో మాట్లాడుతూ.. ఇప్పటికే ఈ కేసులో ఏడుగురిని అరెస్టు చేశామని, తాజాగా మరో నలుగురిని అరెస్టు చేసి వారి నుంచి కొన్ని పత్రాలను సైతం స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు పై మరింత దృష్టి సారించి దర్యాప్తు వేగవంతం చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు.

సంపాదకీయం

బిఆర్ఎస్ టార్గెట్ కాంగ్రెస్

గురువారం 19-10-2023

తెలంగాణలో ఇక కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్యనే పోటీ అన్నట్లుగా ఎన్నికల ప్రచారం సాగుతోంది. సిఎం కెసిఆర్ మొదలు మంత్రులు, నేతలు అంతా కూడా కాంగ్రెస్‌నే టార్గెట్ చేస్తున్నారు. దీనికితోడు కాంగ్రెస్ అధికారం లోకి వస్తే మళ్లీ అంధకారమే అని బిఆర్ఎస్ తన ప్రచారాన్ని ఉధృతం చేసింది. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ప్రియాంకల రాకతో తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్‌లో జోష్ వచ్చింది. ఈ ఎన్నికలు దొరలకు, ప్రజలకు మధ్య జరుగుతున్న పోరుగా రాహుల్ అభివర్ణించారు. ప్రజల తెలంగాణ తెస్తామని హామీ ఇచ్చారు. తాము ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిందని రాహుల్ అన్నారు. ఇది నష్టమైనా ప్రజల కోణంలో ఆలోచించి నిర్ణయం తీసుకున్నామని రాహుల్ చెప్పారు. రాష్ట్రంలో దొరల తెలంగాణ.. ప్రజల తెలంగాణ మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. భారాసా ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, కానీ కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఇచ్చిందని అన్నారు. భారాసాకు ఓటేస్తే..బిజెపికి వేసినట్లేనని అన్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చింది.. ఆ హామీని కాంగ్రెస్ ఎలా సాకారం చేసిందో ప్రపంచమంతా చూసిందన్నారు. సాధారణంగా తమకు నష్టం కలిగించే నిర్ణయాలు పార్టీలు తీసుకోవని, కాంగ్రెస్ మాత్రం తనకు నష్టం కలుగుతుందని తెలిసినా తెలంగాణ ఇచ్చిందన్నారు. కేసీఆర్ గతంలో ఎన్నో హామీలు ఇచ్చారు. దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామన్నారు.. ఇచ్చారా? ఇంటికో ఉద్యోగం ఇస్తామన్నారు.. ఇచ్చారా? డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తామన్నారు.. ఎంత మందికి ఇచ్చారు. లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామన్నారు.. ఎంత మందికి చేశారని అంటూ ప్రశ్నించారు. ఇప్పుడు పోరాటం ఈ రెండు పార్టీల మధ్య అన్నంతగా ప్రచారం సాగుతోంది. మొన్నటి వరకు బిజెపికి కూడా ఉన్నా ఇప్పుడా పార్టీ సోదిలో కూడా ఉందా అన్న అనుమానం కలుగుతోంది. బిజెపి ఇప్పటి వరకు ఒక్క అభ్యర్థిని కూడా ప్రకటించలేదు. వారికి అభ్యర్థులే లేరని బిఆర్ఎస్ ప్రచారం చేస్తోంది. ఈ క్రమంలో రాహుల్ రాకతో కొంత కాక పెరిగింది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలన్నీ మేం నెరవేర్చాం. రాజస్థాన్‌లో అందరికీ ఉచిత వైద్యం ఇస్తామన్నాం.. అమలు చేసి చూపాం. రూ.25 లక్షల వరకు ఉచితంగానే వైద్యం అందిస్తున్నాం. రాజస్థాన్‌లో ఉచిత వైద్యం పథకం దేశంలోనే అద్భుతంగా ఉంది. ఛత్తీస్‌గఢ్‌లో ధాన్యం క్వింటాల్ రూ.2,500కు కొంటున్నాం. దేశంలోనే వరిధాన్యం కొనుగోలు ధర ఛత్తీస్‌గఢ్‌లోనే ఎక్కువన్నారు. కర్ణాటక వెళ్లి చూడండి.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారు. ప్రతి నెలా మహిళలకు వారి అకౌంట్‌లోకి ఉచితంగా డబ్బు పడుతోంది. ఇచ్చిన మాటను కాంగ్రెస్ తప్పకుండా నిలబెట్టుకుంటుందని రాహుల్ గాంధీ చెబుతూనే.. బిఆర్ఎస్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని దెప్పిపొడచడం ద్వారా దానిని ఆత్మరక్షణలో పడేశారు.

తెలంగాణ లో భాజపా చిరునామా కోల్పోయింది. ఇక్కడ భారాస గెలవాలని భాజపా కోరుకుంటోంది. భాజపా, భారాస కలిసి పనిచేస్తున్నాయి. వాటితో ఎంఐఎం కూడా కలిసే ఉంది. పార్లమెంట్‌లో భాజపా ప్రవేశపెట్టిన అన్ని బిల్లులకు భారాస మద్దతు తెలిపింది. కాంగ్రెస్‌ను ఓడించేందుకు భారాస, భాజపా, ఎంఐఎం మిలాఖత్ అయ్యాయన్న వాదనతో కూడా రాహుల్ ఎదురుదాడికి దిగారు. కేసీఆర్‌పై సీబీఐ, ఈడీ, ఐటీ కేసులు ఏమీ ఉండవన్న విషయం ప్రస్తావించడం ద్వారా ఈ రెండు పార్టీల మధ్య బంధం ఉందని ప్రజల్లో ఆలోచనను రేకెత్తించారు. ఇదే భారాస, భాజపా మిలాఖత్‌కు నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి మీ ఆశలు నెరవేరకుండా చేసిందని, మీ ఆశలు, ఆశయాలు నెరవేరాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అన్నారు. ఇదే సమయంలో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం తక్కువగా ఉండటంతో రాజకీయ పరిణామాలు మారిపోతున్నాయి. నేతలు ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో.. ఎక్కడికి జంప్ అవుతారో తెలియని పరిస్థితి. ఇటువారు అటు..అటువారు ఇటు అన్నట్లుగా పార్టీలు మారుతున్నారు. ఈసారైనా టికెట్ దక్కుతుందేమో.. అధినేత కనికరిస్తారేమో అని ఎదురుచూసిన నేతలు పార్టీ హైకమాండ్ కనీసం పట్టించుకోకపోవడంతో ఇక చేసేదేమీ లేక పక్కచూపులు చూస్తున్నారు. ఎన్నికల ముందు అధికార పార్టీలోకి భారీగానే చేరికలు ఉంటాయన్నది జగమెరిగిన సత్యమే. అయితే.. ఇక్కడ గమ్మత్తు ఏంటంటే అధికార బీఆర్ఎస్ నుంచి, ప్రతిపక్ష బీజేపీ పార్టీల నుంచి ఊహించని రీతిలో నేతలంతా కాంగ్రెస్‌లోకి క్యూ కట్టేస్తున్నారు. ఇప్పటికే ఈ రెండు పార్టీలకు చెందిన ముఖ్య నేతలు ఢిల్లీ వేదికగా కండువాలు కప్పుకోగా.. తాజాగా బీజేపీ నుంచి బీఆర్ఎస్ నుంచి కొందరు హస్తం గూటికి చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. ఇకపోతే కాంగ్రెస్‌పై అభాండాలు వేయడం ద్వారా లబ్ది పొందాలన్నది బిఆర్ఎస్, బిజెపిల ప్లాన్‌గా ఉంది. రాష్ట్రకాంగ్రెస్‌లో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే తెలంగాణ ఏర్పడినప్పటి నుంచీ కాంగ్రెస్ పార్టీ సమైక్యవాదుల కుట్రలకు బలవుతున్నట్టుగా అర్థమవుతుంది. ఎన్నికల ప్రచారాల్లో భాగంగా ప్రజలకు ఇవ్వాల్సిన హామీలు, కేసీఆర్ పాలనా వైఫల్యాలు చర్చకు రావాల్సిన సమయంలో, షర్మిల, కేవీపీ అంశాలు కాంగ్రెస్ చుట్టూ తిరుగుతున్నాయి. ఎన్నికల సమయంలోనే షర్మిల, కేవీపీ ఎందుకు చర్చకొస్తున్నారన్నది గమనిస్తే తెలంగాణ కాంగ్రెస్‌పై ఓ పథకం ప్రకారం కుట్ర జరుగుతున్న విషయం గమనించవచ్చు. కాంగ్రెస్ ముసుగులో సమైక్యవాదులు వస్తున్నారని బిఆర్ఎస్ పల్లవి అందుకుంది. గత ఎన్నికల్లో చంద్రబాబు బొడ్లో కత్తి పెట్టుకుని తిరుగుతున్నాడని చెప్పింది. ఇప్పుడు ఇలా ఎన్ని ప్రచారాలు చేసినా గతంలో ఉన్న ఊపు బిఆర్ఎస్‌కు లేదన్నది వాస్తవం. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతున్నదంటూ పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఇలా కాంగ్రెస్‌పై బురద జల్లడం ద్వారా లబ్ది పొందే ప్రయత్నాలను బిఆర్ఎస్, బిజెపిలు ముమ్మరం చేశాయి.

రాహుల్ ఉన్న ఏకైక అర్హత వారసత్వ అర్హతే

- తెలంగాణ గురించి రాహుల్‌కు అవగాహన లేదు

- కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణలో స్వర్ణయుగం : మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట,అక్టోబర్19

:ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అసలు అధ్యక్షుడు ఖర్గేను మూలన పడేసిన గాంధీ కుటుంబం కుటుంబ పాలన గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడిన మంత్రి నిన్న రాహుల్ గాందీ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.రాహుల్‌కు ఉన్న ఏకైక అర్హత వారసత్వ అర్హతనే అని పేర్కొన్నారు. కుంభకోణాలకు, అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు. రాహుల్ గాంధీ మాటలు విని తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. పగలు దొంగతనం చేస్తూ దొరికిపోయిన పగటి దొంగ రాసిచ్చిన స్క్రిప్ట్‌ను రాహుల్ చదువుతున్నారని విమర్శించారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టుల ఖర్చు రూ.లక్ష కోట్ల లోపే ఉంటుందని, అలాంటప్పుడు లక్ష కోట్ల అవినీతి జరిగిందని రాహుల్ ఎలా అంటారని ప్రశ్నించారు. ఇంత అవినీతి జరిగితే ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ బస్సుయాత్ర తుస్సుమనడం ఖాయం అన్నారు. సంక్షేమంలో స్వర్ణయుగానికి కేరాఫ్ తెలంగాణ అన్నారు. మోదీ దయా దాక్షిణ్యాల మీద బతుకుంది గాంధీ కుటుంబం అన్నారు. బోఫోర్స్ కేసులో పీకలలోతు కూరుకు పోయిన చరిత్ర గాంధీ కుటుంబానిదని పేర్కొన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతులకు ఐదుగంటల కరెంట్, రైతులు పండించిన ధాన్యం కూడా కొనలేమని చేతులెత్తేసిన చేతకాని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఫైర్ అయ్యారు. ఈ సమావేశంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపాల వెంకటనారాయణ గౌడ్, జిల్లా గ్రంథాల చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిశోర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నరసింహారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, గండూరి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

ఎసిబికి చిక్కిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిశ్రమల అధికారి

జయశంకర్ భూపాలపల్లి,అక్టోబర్19

:జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిశ్రమల అధికారి గంగాధర శ్రీనివాస్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ములుగు జిల్లా మల్లంపల్లికి చెందిన గుగులోతు లచ్చిరాం గత సంవత్సరం అశోక్ లేలాండ్ వాహనాన్ని రూ. 53 లక్షలకు జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా కొనుగోలు చేశారు. ఇందుకు సంబంధించి సబ్సిడీ కోసం జిల్లా పరిశ్రమల శాఖలో దరఖాస్తు చేసుకున్నాడు. ఈ క్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస్ లచ్చిరాం నుంచి మొదట రూ. 50 వేలు తీసుకున్నాడు. అనంతరం మళ్లీ రూ. 60,000 కావాలని డిమాండ్ చేయడంతో లచ్చిరం వరంగల్‌లోని ఏసీబీ కార్యాలయంలో సంప్రదించారు. దీంతో లచ్చిరం గురువారం రూ. 15000 జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస్‌కు లంచంగా ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అతన్ని హైదరాబాద్‌లోని ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్లు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు.

రేవంత్‌రెడ్డిపై ఈడికి ఫిర్యాదు చేస్తాం

హైదరాబాద్,అక్టోబర్19

:టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ టికెట్లను కోట్ల రూపాయలకు అమ్ముకున్నారని గద్వాల్ కాంగ్రెస్ నేత కురువ విజయ్ కుమార్ ఈడీకి ఫిర్యాదు చేశారు. టికెట్లు అమ్ముకున్న డబ్బులతో మనీ ల్యాండరింగ్ జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు విజయ్ కుమార్. రేవంత్ రెడ్డిపై సమగ్ర విచారణ జరపాలని ఈడీకి విజ్ఞప్తి చేశారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారితో రాత్రికి రాత్రి బేరం కుదుర్చుకొని కాంగ్రెస్ పార్టీ టికెట్ల కేటాయింపులో రేవంత్ రెడ్డి కోట్లాది రూపాయలు తీసుకున్నాడని విజయ్ కుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా వెంటనే విచారణ జరిపించాలంటూ హైదరాబాద్‌లోని ఈడీ జాయింట్ డైరెక్టర్‌కు సాక్షాలతో సహా ఫిర్యాదు చేశారు. గద్వాల చెందిన కురువ విజయ్ కుమార్, బహదూర్ పురా నియోజకవర్గానికి చెందిన ఖాలిమ్ బాబాలతో పాటు కాంగ్రెస్ పార్టీ బహిష్కృత నేతలు కూడా రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

తెలంగాణ రాక ముందు.. వచ్చినంక ఎలా ఉందో ప్రజలకు తెలుసు

- బిఆర్ఎస్ గెలిచాక హామీలన్నీ అమలు చేస్తాం

- మేనిఫెస్టో నిరుపేదలకు వరం : మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్, అక్టోబర్19

సీఎం కేసీఆర్ సారధ్యంలోని బీఆర్ఎస్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని, మూడవ సారి బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిఅన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మామడ మండలం వాస్తవాపూర్ గ్రామానికి వచ్చిన మంత్రికి అపూర్వ స్వాగతం లభించింది. గుస్సాడీ నృత్యంతో, మంగళహారతులతో, బతుకమ్మ ఆటపాటలతో మహిళలు మంత్రికి స్వాగతం పలికారు. వృద్ధులు, యువ ఓటర్లను కలుస్తూ..అభివృద్ధి ఆగవద్దు, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే.. బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇటీవల ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ మేనిఫెస్టో నిరుపేదలకు వరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తామని మాటిచ్చారు. అంతకుముందు వాస్తవపూర్ అంజనేయ స్వామిని దర్శించుకుని మంత్రి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు మన బతుకులు ఎట్లుండే.. తెలంగాణ వచ్చినంకా మన బతుకులు ఎట్ల బాగుపడ్డాయో మనమ కళ్ల ముందు కనపడుతున్నది. వాస్తవాపూర్‌కు 25 ఏండ్ల క్రితం వరకు రోడ్ లేకుండే గతంలోనే ఈ ఊరికి రహదారి సౌకర్యం కల్పించాం. ప్రధాన రహదారి నుంచి ఇక్కడికి మూడు నిమిషాల్లోనే వస్తున్నం. గిరిజనులు కల్మషం లేని మనుషులు, కోపతాపాలు ఉండవు. ఎన్నికల సమయంలో మీ ఊరికి వచ్చి మీ ఆశీర్వాదం తీసుకోవడం అనవాయితీగా మారింది. అందుకే మీ ఆశీర్వాదం కోసం మీ ఊరికి వచ్చిన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసి ఆశీర్వదించండి. ఎల్లవేళలా మీకు అండగా ఉంటానని హామీనిచ్చారు. గిరిజనులు, ఆదివాసీల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో చేసిందని తెలిపారు. బీఆర్ఎస్ తోనే మరింత అభివృద్ధి సాధ్యమని, అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఓటు వేయాలని అభ్యర్థించారు.

రాహుల్‌గాంధీపై ఫ్లెక్సీల కలకలం

- జగిత్యాలలో 75 ఏండ్లలో బిసి అభ్యర్థిని సిఎం చేయటానికి కరువ్వయారా అని నిలదీత

జగిత్యాల,అక్టోబర్19(ఆర్ఎన్ఎ): జగిత్యాల జిల్లా కేంద్రంలో ఫ్లెక్సీలు కలకలం రేపాయి. రాష్ట్రంలో బస్సు యాత్ర చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీకి వ్యతిరేకంగా జగిత్యాల పట్టణంలో ఫ్లెక్సీలు వెలిశాయి. 75 ఏండ్లలో సీఎంను చేయడానికి కాంగ్రెస్‌కు బీసీ అభ్యర్థి కరువయ్యాడా అంటూ బీసీ సంఘాల ఐక్య వేదిక పేరుతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. బీసీలను కరివేపాకులా వాడుకుంటారా అని అందులో నిలదీశారు. ఇరువు అగ్రనేతలు శుక్రవారం జగిత్యాల జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో గుర్తుతెలియని వక్తులు పట్టణ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ కరెంట్ కోతలు

- పాతపద్ధతిలోనే పంటలు ఎండబెట్టాల్సిందే

- కాలిన ట్రాన్స్‌ఫార్మర్లు దర్శనమిస్తాయి

- విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి హెచ్చరిక

సూర్యాపేట,అక్టోబర్19

కాంగ్రెస్ వస్తే కరెంట్ కష్టాలు ముమ్మాటికీ నిజం అవుతాయని, మళ్లీ కోతలు, వాతలు తప్పవని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ మాటలు నమ్మితే నట్టేల మునగాల్సిందేనని హెచ్చరించారు. కల్లబొల్లి కబుర్లు చెప్తున్న కాంగ్రెస్‌ను నమ్మి ఓట్లేస్తే, వాళ్లు అధికారంలోని రాగానే కరెంటుపైనే పడతారని హెచ్చ రించారు. వ్యవసాయానికి మూడు గంటలే కరెంటు సరిపోతుందని కాంగ్రెస్ రాష్ట్ర నేతల మాటలే ఇందుకు ఉదాహరణ అన్నారు. అభివృద్ధిని ముందుకు తఈసుకుని వెళ్లే సత్తా ఉన్న నాయకుడు కెసిఆర్ మాత్రమేనని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ వ్యాఖ్యల్లో నిజం లేదన్నారు. దొరలంటూ హేళన చేయడం ఆయనకే చెల్లిందన్నారు. వాళ్లని నమ్మితే అధికారం కోసం కొట్టుకోవడం నిజం చేస్తారని అన్నారు. తెలంగాణ ప్రజలను ముంచిందెవరో ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. 50 ఏండ్లు మనల్ని రాచి రంపాన పెట్టిందెవరో.. న్యాయం కోసం పోరాటం చేస్తే తెలంగాణ బిడ్డలను కాల్చి చంపిందెవరో గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. మళ్లీ అదే పార్టీకి ఓటేస్తే కరెంట్ బంద్ అవుతుందని, పరిశ్రమలు మూసివేసుకొనే పరిస్థితి వస్తుందని చెప్పారు. రాష్ట్రం మళ్లీ విపక్షాల చేతిలో పడితే కరెంట్ కోతల బాధలు తప్పవు.. పరిశ్రమలు బంద్ అవుతాయి. అన్ని ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడతారని, కావున అంతా ఆలోచన చేసి బీఆర్ఎస్ పార్టీని మరోమారు ఆదరించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఆపద మొక్కులు మొక్కేవాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలో కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి రైతులు ఏడ్చినా నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మంత్రి విమర్శించారు. ఆనాడు పంట వేస్తే సగం పొలం ఎండిపోయేదని, మోటార్లు రెండుమూడు సార్లు కాలిపోయేవని గుర్తు చేశారు. ఈ రోజు కాళేశ్వరం ప్రాజెక్ట్ పూర్తిచేసుకున్నందున సాగునీటికి ఢోకా లేకుండా పోయిందని అన్నారు.. కెసిఆర్ ప్రాణాలకు తెగించి తెలంగాణ కోసం పోరాటం చేస్తుంటే దిక్కులేని స్థితిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు, పదవుల కోసం నోరుమూసుకున్నారు. ఉమ్మడి ఎపిలో మనకు మంచినీళ్లు, కరెంటు లేని పరిస్థితులు కల్పిస్తే ఎన్నో ఇబ్బందులు పడ్డాం. ప్రజలు వలస పోయి బతకాల్సి వచ్చింది. పాలమూరు వంటి జిల్లాలు సగానికి సగం ఖాళీ అయ్యి బొంబాయి వంటి ప్రాంతానికి పోయి బతికారు. అసెంబ్లీలో నాటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వను ఏం చేసుకుంటారో చేసుకోండి అని అహంకారానికి పరాకాష్టగా మాట్లాడినా ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా అట్లెట్ల అంటావని ప్రశ్నించలేదు. అలాంటి వారికి అధికారం అప్పగించకుండా జాగ్రత్త పడాలని అన్నారు.